మహాత్ముడి అడుగుజాడల్లో నడవాలి

◆ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

◆ వాడవాడనా గాంధీ జయంతి

మక్తల్‌టౌన్, అక్టోబర్ 2: జాతిపిత మహాత్మా గాంధీజీ అడుగు జాడల్లో ప్రతిఒక్కరూ నడిచి, గాంధీ కలలను నిజం చేయాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. జాతిపిత మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని సోమవారం మక్తల్ పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో మహాత్ముడి విగ్రహానికి ఎమ్మెల్యే చిట్టెం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సత్యం, అహింసా గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌గుప్తా, మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, నాయకులు శ్రీహరి, ఈశ్వర్‌యాదవ్, సాగర్, వాసవీ క్లబ్ సభ్యులు రతన్, సూరి, నాగరాజ్, శ్రీనివాస్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం

మాగనూర్ మండలంలో..

మాగనూర్, అక్టోబర్ 2: గాంధీ చూపిన అహింసా మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఎంపీడీవో శశికళ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ జయంతిని మండలంలోని ఆయాగ్రామాలతోపాటు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోతోపాటు ఎంపీపీ శామలమ్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ఎంపీవో జైపాల్‌రెడ్డి, ఉప్ప సర్పంచ్ సుధ, సీనియర్ నాయకులు లక్ష్మణ్‌యాదవ్,బస్వరాజు, మహదేవ్, వెంకటయ్య, నరేశ్ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శ్రమదానం

మక్తల్, అక్టోబర్ 2: మక్తల్ పట్టణంలో సోమవారం గాంధీ జయంతి సందర్భంగా లయన్స్‌క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంబాదాస్ రావు, క్లబ్ సభ్యులు లయన్స్ క్లబ్ సేవా భవనం వద్ద పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశ్, నరేందర్, సభ్యులు అశోక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జాతిపితకు ఘన నివాళి

ఊట్కూర్, అక్టోబర్ 2: గ్రామ సీమల అభివృద్ధే ధ్యేయంగా పరితపించిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతిఒక్కరం కృషి చేద్దామని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు. సోమవారం గాంధీ జయంతి వేడుకలను తాసీల్దార్ కార్యాలయంతోపాటు అన్ని గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలు, గాంధీనగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజంలో శాంతిని పెంచేందుకు ప్రతిఒక్కరూ గాంధీ మార్గాన్ని అనుసరించాలని ఆర్ఐ రాఘవేంద్రారెడ్డి కోరారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచులు సూర్యప్రకాశ్‌రెడ్డి, సుమంగళ, మాణిక్యమ్మ, యశోద, కతలప్ప, పాపమ్మ, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కోస్గి మండలంలో..

కోస్గి, అక్టోబర్ 2: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష, కమిషనర్ శశిధర్, సిబ్బంది పూలమావేసి నివాళులర్పించారు. అలాగే ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రామాలయం చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ రామకృష్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజేశ్, కృష్ణయ్య, శ్రీరాములు, సూర్యనారాయణ, నాగరాజు, చందు, శ్రీనివాస్, సుభాశ్, సురేశ్ పాల్గొన్నారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేటరూరల్, అక్టోబర్ 2: పేట మండలంలోని సింగారం, జాజా పూర్, అప్పక్‌పల్లి, అప్పిరెడ్డిపల్లి, కొల్లంపల్లి, అంత్వార్ తదితర గ్రామాల్లో సోమవారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల్లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచులు జయంతి, సుగందమ్మ, వెంకటమ్మ, ప్రభావతి, సాయిరెడ్డి, రాములు తదితరులు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తపస్ సంఘం ఆధ్వర్యంలో పేట గాంధీనగర్‌లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరసావర్కర్ చౌరస్తాలో గాంధీతోపాటు మాజీ ప్రధాని లాల్‌బద్దూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూజలు చేశారు. చేనేత సంఘాల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.విద్యాశాఖ అధికారి కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఏఎంవో విద్యాసాగర్,సెక్టోరల్ అధికారి నా గార్జున రెడ్డి, ఉదయభాను, డీఎస్‌వో భానుప్రకాశ్ పూలమాలవేసి నివాళులర్పించారు.

గాంధీ సేవలు అమూల్యం

నారాయణపేట, అక్టోబర్2: దేశ స్వాతంత్ర్యానికి,జాతినిర్మాణానికి మహాత్మా గాంధీ అందించిన సేవలు అమూల్యమైనవని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు విజయ్‌సాగర్ అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణం లోని గాంధీనగర్‌లో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, శివరాంరెడ్డి, రాజు, వినోద్, సరాఫ్‌నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎస్సీ కార్యాలయంలో ఎస్సీ వెంకటేశ్వర్లు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాబాకాలనీలో కాశీనాథ్, సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు రోడ్లకిరువైపులా మొక్కలు నాటి నీరు పోశారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, అక్టోబర్ 2: మండల కేంద్రంతోపాటు హిందూపూర్ తదితర గ్రామాల్లో సోమవారం మహాత్మాగాంధీ, లాల్ బహుద్దూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించారు. నాయకులు వారి చిత్రపటాలకు పూ లమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అఖిల పక్ష నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్వ మండలంలో..

నర్వ అక్టోబర్ 2: మండలంలోని నర్వ, లంకాల, పెద్దకడ్మూర్, యాంకి, కల్వాల, సీపూర్, కొత్తపల్లి, జక్కన్నపల్లి, లక్కర్‌దొడ్డి, రాయికోడ్, రాజుపల్లి, పాతర్‌చేడ్, ఉందెకోడ్, జంగంరెడ్డిపల్లి, రాంపూర్, కుమార్‌లింగంపల్లి, నాగిరెడ్డిపల్లి, బెక్కర్‌పల్లి, ఎల్లంపల్లిలో మహాత్ముడి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రభుత్వ కార్యాలయాలు, సింగిల్ విండో కార్యాలయంలో వైస్ చైర్మన్ లక్ష్మణ్ పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో అఖిలపక్షం నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకుల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ మండలంలో..

మక్తల్ అర్బన్, అక్టోబర్ 2: పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు గాంధీ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం ఆలయం నుంచి గాంధీచౌక్, ఆజాద్‌నగర్ మక్తల్ పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ, ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గాంధీజీ, శాస్త్రీలకు నివాళి

ధన్వాడ, అక్టోబర్ 2: జాతీపిత మహాత్మాగాంధీ, దివంగత మాజీ ప్రధాని లాల్‌బహుదూర్ శాస్త్రీ జయంతిని పురస్కరించుకొని ధన్వాడ సింగిల్ విండో కార్యాలయంలో సోమవారం వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కొండ్రోనిపల్లిలో గ్రామసభను నిర్వహించి నివాళులర్పించారు. గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్లు కొండయ్య తల్లి చింతకుంట మణెమ్మ, యుగంధర్ తండ్రి సంజన్నను సర్పంచ్ పద్మమ్మ శాలువాతో సన్మానించారు. ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలలో విగ్రహానికి సర్పంచ్ అమరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఉమేశ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

మరికల్, అక్టోబర్ 2: మరికల్ వికాస వేదిక ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం గ్రంథాలయం వద్ద డాక్టర్‌జీవీకేఆర్ గౌడ్ తో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 200మందికి వివిధ రకాల వైద్యచికిత్సలు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ సురేఖారెడ్డి మాట్లాడుతూ.. మరికల్ వికాస వేదిక ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజలకు వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, మండల కోఆప్షన్ సభ్యులు మతీన్, సీఐ రాజేందర్‌నాయక్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రాజేశ్‌యాదవ్, మరికల్ వికాస సమితి సభ్యులు ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, గ్రామస్తులు మల్లికార్జున్, మల్లయ్య, మణికంఠ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్ , అక్టోబర్ 2: మండలంలోని ఆయా గ్రామాల్లో సర్పంచులు మహాత్మా గాంధీ జయంతిని నిర్వహించారు. మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం నాయకలు, సీఐ, ఎస్సై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐ రాజేందర్‌నాయక్, ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి, అఖిలపక్ష నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, యాదవులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాంధీ మార్గం అనుసరించాలి

◆ జెడ్పీ చైర్‌పర్సన్ వనజాగౌడ్

నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ వనజాగౌడ్

నారాయణపేట టౌన్, అక్టోబర్ 2: నేటి యువతరం గాంధీజీ జీవన మార్గాన్ని అనుసరించాలని జెడ్పీ చైర్‌పర్సన్ వనజ గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని జెడ్పీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మా ట్లాడుతూ గాంధీజీ అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను ప్రపంచానికి అందిం చిన మహనీయుడన్నారు.కార్యక్రమంలోజెడ్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ చూపిన అహింసా పద్ధతులను ప్రతిఒక్కరూ పాటించాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా సో మవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాంచందర్, తాసీల్దార్ రాణా ప్రతాప్‌సింగ్, సిబ్బం ది పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎస్పీ వెంకటేశ్వర్లు, పోలీసులు

కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

జిల్లాకేంద్రంలోని గాంధీనగర్‌లో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఊట్కూర్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మాగనూర్‌లో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

మరికల్‌లో నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ధన్వాడ బాలుర పాఠశాలలలో నివాళులర్పిస్తున్న సర్పంచ్

నర్వలో నివాళులర్పిస్తున్న నాయకులు

కోస్గి మున్సిపల్ కార్యాలయంలో..